# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 84 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 22-6-2025 | వెల : .రూ. 5.00


## ప్రపంచ శాంతికి
# యోగా దిక్సూచి

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు చేసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

**విశాఖపట్టణం, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర -మిగతా 2 లో







## ఇరాన్ పై దాడులు మోడీ మౌనం విడాలి

- ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు
- భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా

**న్యూఢిల్లీ,జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. -మిగతా 2 లో




## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

- నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
- దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. -మిగతా 2 లో

## 22 వేల మంది రైతులకు
# రైతుభరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక



**సంగారెడ్డి,జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి -మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్ ఘాటు విమర్శలు

"సీబీఐ విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్, ప్రభాకర్ రావు జైలులో ఉండేవాళ్లే"

**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో స్పందించారు. శనివారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "ఈ కేసును సీబీఐకి అప్పగిస్తే ఇప్పటికే దోషులందరినీ జైలులో ఉండేలా చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. "ప్రభాకర్ రావు లాంటి వ్యక్తి జీవితాలను నాశనం చేశాడు. నన్ను అరెస్ట్ చేయాలని అర్ధరాత్రి పోలీసులకు ఆదేశించిన వ్యక్తికి రాచమర్యాదలు ఎందుకు?" -మిగతా 2 లో

## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి
# దిక్సూచి కావాలి

### ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం



- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డిఎ పెంపు
- 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి

**హైదరాబాద్ -జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం -మిగతా 2 లో

## జనాభా పెరుగుదలే
# అభివృద్ధికి ఆటంకం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జనాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన -మిగతా 2 లో

## పాడి కౌశిక్ రెడ్డి కి ఊరట

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు



**వరంగల్** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో -మిగతా 2 లో

## విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

### మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం



**టెహ్రాన్,** ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. -మిగతా 2 లో

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ.

# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

(మొదటి పేజీ తరువాయి)

చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు రూ.3 వడీకి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీసుకోన్న పంట రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలుపడంతో ఎంతో మంది రైతులు బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించారన్నారు. అప్పులు చెల్లించిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు భరోసా కలిపించేందుకు కేసీఆర్ రైతు బీమా పథకంను అమలు చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రైతులు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. రైతులకు భాకీ ఉన్న రూ.12 వేలు ముందుగా రైతుల ఖాతాలో జమా చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో పంటల బీమా పథకంను అమలు చేస్తామని ప్రకటించి, మాట తప్పడం జరిగిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలను బంద్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వికారాబాద్, గద్వాల్ జిల్లాలో రైతులు పంట భూములు తీసుకోరాదని పోరాటం చేస్తే బేడిలు వేసి జైల్లో పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు గుణపాఠం చెపేందుకు రైతులు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాదు బేడీల రాజ్యం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూములు కొనుగోలు చేసేందుకు రియల్ వ్యాపారులు వచ్చే వారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అవసరం కోసం భూములు అమ్మకం చేస్తామని తెలిపినా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు రావడంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఒక పైసా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.

# ఇరాన్ పై దాడులుమోడీ మౌనం విడాలి

(మొదటి పేజీ తరువాయి)

దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎలాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళు ్ళ, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

# విరుచ్చుకు పడుతున్న ఇజ్రాయిల్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహ్‌రియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ ఇరాన్‌లో బెహ్నామ్ షాహ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సాహ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ఎ÷-లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.

# ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్ ఘాటు విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)



అని ప్రశ్నించారు. "ఫోన్ ట్యాపింగ్‌పై రాధాకిషన్ రావు వాంగ్మూలం ఇచ్చినా కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు విచారించడం లేదు?" అని మండిపడ్డారు. "రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ కోరారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు వెనక్కి తగ్గుతున్నారు?" అని ప్రశ్నించిన బండి సంజయ్, కాంగ్రెస్%-బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. 'ఫోన్ ట్యాపింగ్‌పై దమ్ముంటే సీబీఐ విచారణ కోరాలి. సిట్ విచారణకు నేను పూర్తిగా సహకరిస్తా. చట్టప్రకారం వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు..

# పాడి కౌశిక్ రెడ్డి కి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు.;ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి డిఎ నీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న %ణూ% ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది, 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు.

## 2025 జూన్ 22, ఆదివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
**తిథి**
చతుర్దశి: జూన్ 21, రాత్రి 4:52 నుండి జూన్ 22, రాత్రి 5:36 వరకు
అమావాస్య: జూన్ 22, రాత్రి 5:36 నుండి జూన్ 23, రాత్రి 6:32 వరకు
**నక్షత్రం**
ఉత్తరాషాఢ: కొనసాగుతుంది ు జూన్ 22, మధ్యాహ్నం 9:12 వరకు
శ్రవణం: జూన్ 22, మధ్యాహ్నం 9:12 నుండి జూన్ 23, మధ్యాహ్నం 10:43 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:49
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: లేదు (అమావాస్య రాత్రి)
చంద్రాస్తమయం: ఉదయం 7:43 (సుమారు)
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:10 - 4:58
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 - 12:46
అమృతకాలం: ఉదయం 7:06 - 8:52 వరకు
**అశుభ సమయాలు**
రాహుకాలం: సాయంత్రం 5:10 - 6:49
యమగండం: మధ్యాహ్నం 12:18 - 1:57
గులికకాలం: మధ్యాహ్నం 3:35 - 5:10
దుర్ముహూర్తం: ఉదయం 5:48 - 6:40, మధ్యాహ్నం 4:01 - 4:53
వర్జ్యం: ఉదయం 7:06 - 8:52 వరకు

# నీట్‌లో ప్రతిభ చాటిన గిరిజన యువకుడు రాహుల్‌కు ఘన సత్కారం

**బీజేపీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన తల్లోజు ఆచారి**



**ఆమనగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సాకిబండ తండాకు చెందిన రైతుబిడ్డ సభావత్ పత్యా నాయక్ కుమారుడు రాహుల్, నీట్-యూజీ ప్రవేశ పరీక్షలో 470 మార్కులతో రాష్ట్రస్థాయిలో 591వ ర్యాంకు సాధించి మెడికల్ సీటు పొందిన సందర్భంగా ఆమనగల్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "నీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సత్తా చాటిన గిరిజన యువతకు హృదయపూర్వక అభినందనలు. రాహుల్ వంటి విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు. వైద్య వృత్తిలో అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు ఝూన్సీ శేఖర్, చెన్నకేశవులు, పాషా భాయ్, బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవి రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మళ్యా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దండుమైలారం జెడ్పీ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం

**విద్యార్థులకు యోగాసనాల ప్రాముఖ్యతపై అవగాహన**



**దండుమైలారం, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుమైలారంలో శనివారం యోగా వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ అధ్యక్షత వహించగా, పిడి పుణ్యవతి టీచర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సూక్ష్మ వ్యాయామం, స్థూల వ్యాయామం, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం తదితర యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా సోషల్ టీచర్ పూజారి రమేశ మాట్లాడుతూ, "యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రతిరోజూ యోగాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ శోభ, ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ సరిత, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో యోగ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్‌నగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, "ప్రపంచమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, విశ్వశాంతితో ముందుకు సాగాలన్నదే యోగా దినోత్సవ ఉద్దేశం. యోగం భారతదేశం నుంచి ఆవిర్భవించిన గొప్ప సంపద. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన యోగ గురువుల సూచనలతో పలు ఆసనాలు చేసి, యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పట్టణ సీఐ విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ బస్వం, పానుగంటి శశిధర్, గవ్వయ్య, వెంకటయ్య శ్రీనివాస్, ఇంజుమారి గోపాల్, మున్నా, సుదర్శన్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, నెహ్రూ నాయక్, కొప్పునూరి ప్రవీణ్, లింగారెడ్డి గూడ అశోక్, వీరశం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు, సమన్వయం తో పని చేయండి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే**



**షాద్ నగర్, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు అధికారులను ఆదేశించారు.అదే విధంగా వర్షాకాలం దృష్ట్యా సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జరుగుతున్న చెరువుల పురారుద్ధరణ పనుల వేగం పెంచి త్వరగా పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. .బిటి రోడ్డు నిర్మాణ పనులకు అవసరమయ్యే మట్టిని సమీప ప్రాంతాల నుంచి తీసుకోవడానికి అనుమతించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో జ్యాప్యం నివారించాలని కోరారు.అంచు కుంటకు మరుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఈ మధుసూదన్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏ. ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్యం కోసం యోగా.!'

**- ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు**





**యాచారం , జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ZPHS మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలను హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంధ్భంగా మాట్లాడుతూ...యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ఆత్మస్థైర్యం కలుగుతాయని అన్నారు . ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, యోగాసనాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ



**ఆమనగల్, జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో శనివారం ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా ఒమేగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలైజా మాట్లాడుతూ పేదలకి సేవ చేయటం యేసు ప్రభువు మాకు ఇచ్చిన అవకాశమన్నారు. పేదలకి , అనాథలకి బలహీనులకి యేసు ప్రభువు చేసిన పరిచర్య ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేదలైన ప్రజలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కట్ట రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేసిన గ్రామస్థులు



**మంచాల, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని లోయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వివిధ యోగాసనాలు చేశారు. "యోగాతో శరీరం, మనసు, ఆత్మ ఆరోగ్యంగా ఉంటాయి. ప్రతిరోజూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకుంటే ఒత్తిడి తగ్గి ఆనందంగా జీవించవచ్చు" అని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బండి రాజు గౌడ్, కారింగు రాజు, మాజీ అధ్యక్షుడు చెరుకు జంగయ్య, కొప్పుల హనుమంతు, మోర శ్రీశైలం తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో యోగాసనాలు, ఆరోగ్య చైతన్యం



**మంచాల, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మంచాల మండల అధ్యక్షుడు నూకం విజయ్ కుమార్ (రాజు) ముదిరాజ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, యోగాసనాల ప్రాముఖ్యతను వివరించారు. యోగ గురువు ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులు, కార్యకర్తలకు యోగాసనాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఇంజమూరి వెంకట్ రెడ్డి, దన్నే బాషయ్య, మారగోని శ్రీశైలం, పొండాలా జంగయ్య గౌడ్, చివిరాల పాండు, బిక్షపతి, జగదీశ్వర్ రెడ్డి, ఐలయ్య, చంద్రశేఖర్, పూర్ణచంద్, సురేష్, బొడ్డు రాజేష్, గౌర శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు, సంఘ స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సోషల్ వెల్ఫేర్ విద్యార్థులతో భోజనం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం హైదరాబాద్ గౌలిదొడ్డి రెసిడెన్సీలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడిన మంత్రి, వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు. "మీరు బాగా చదవాలి, పెద్ద కలలు కనాలి. రేపటి రోజున ఐఏఎస్‌లు, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలి. ప్రభుత్వం మీ వెంటే ఉంది" అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి



**ఎల్బీనగర్ , జూన్ 21( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలనిబీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ శ్రీకాంత్ చారి చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో నా రోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ ...తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సర్ దేనని అన్నారు. ఉద్యమానికి ఆయన చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ 'జాతిపిత'గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని అసెంబ్లీ ఆవరణలో 51 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకపోతామని వచ్చే సంవత్సరం వర్ధంతి లేదా జయంతి రోజు సందర్భంగా కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు . ఉద్యమాలతో ఉద్యమకారులందరినీ ఉత్తేజపరిచి వారి యొక్క సుదీర్ఘమైనటువంటి ఆలోచనలతో తెలంగాణ ఏర్పాటులో ప్రముఖ భూమిక పోషించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముల్కి ఉద్యమం , ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అని 1969 లో నీళ్లు నిధులు నియామకాలు అనే సిద్ధతం తో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు .ముఖ్యంగా జయశంకర్ సార్ ఆలోచనలు కాలోజీ గారు అన్న ఒకే ఒక మాటకు "పుట్టుక నీది మరణం నీది. కానీ బ్రతుకంతా దేశానిది "అనే ఒక మాటకు దానిని ఆదర్శంగా తీసుకొని తాను చనిపోయేంతవరకు సమాజానికి తెలంగాణ జాతికి సేవ చేయాలనే తపనతో బతికినటువంటి ఏకైక నిస్వార్థ సేవకుడు ఎవరైనా ఉన్నారంటే అది జయశంకర్ గారిని చెప్పవచ్చు తాను మరణించే వరకు ఎలాంటి సంపద లేకుండా స్వార్థం లేకుండా కేవలం రెండు జతల బట్టలు ఒక అపార్ట్మెంట్లో ఒక ఫ్లాట్ మాత్రమే కలిగినటువంటి ఉద్యమకారుడు . అందుకే జయశంకర్ గారి ని జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని కోరుతున్నాం. ఒకవేళ ప్రభుత్వం ప్రకటించని యెడల అన్ని కుల సంఘాల తోటి ఉద్యమకారులను కలుపుకొని జయశంకర్ గారి యొక్క ఆశయాలను ఎవరైతే ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన కలిగినటువంటి వారిని కలుపుకొని విశ్వబ్రాహ్మణులందరినీ అన్ని సంఘాలని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున మేము హెచ్చరిస్తూ ఉన్నాం . కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఒక పార్టీ వ్యక్తిగా చూడకుండా తన యొక్క ఆదర్శాలను ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం. "జాతిపిత" గా ప్రకటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండి కట్ల వెంకటేశ్వర్లు విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు రాళ్ల బండి విష్ణు చారి అఖిలభారత విశ్వకర్మ సంఘం మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు భరత్ కుమార్ మీడియా ఇంచార్జ్ కుందనం రవికుమార్ విశ్వబ్రాహ్మణ సంఘం మనమయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారం లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు





**యాచారం, జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను యాచారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో గురువు కొండాపురం వెంకటేష్ బిజెపి నాయకులు కార్యకర్తలకు యోగసనాలు నేర్పించి యోగ ప్రాముఖ్యత గురించి తెలియచేసారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు బాష మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న ఉరుకుల పరుగుల జీవన శైలితో బీపీ, షుగర్, క్యాన్సర్లు, కిడ్నీ సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయన్నారు. కోట్లు సంపాదించేవారికి కూడా ప్రశాంతత ఉండడం లేదని తెలిపారు. ఇలాంటి సమస్యలన్నింటికీ యోగా చక్కని పరిష్కార మార్గమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మర్రిపల్లి అంజయ్య మరియు వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మార్కెట్‌లో కమర్షియల్ దుకాణాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు


### -జూన్ 27న ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా



**ఆమనగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణాల సముదాయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ విషయంపై శనివారం నిర్వహించిన మార్కెట్ పాలకవర్గ సమావేశంలో కమిటీ చైర్‌పర్సన్ యాటగీత నరసింహ ముదిరాజ్ సభ్యులతో చర్చించారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రారంభోత్సవం జరగనుండగా, ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరుకానున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులను ఆమె కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, రమేష్ గౌడ్, కండె పాండురంగయ్య, జంగయ్య గౌడ్, నాగిళ్ల యాదయ్య, సంపత్ కుమార్, నరేష్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి - పేదలకు వరం

### - ఆంగోత్ వెంకటేష్ పవార్



**యాచారం, జూన్21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తక్కళ్లపల్లి తండా పరిధిలోని ఎర్రగొల్ల తండా వాసి అయిన రమావత్ తుల్చ కు సీఎం సహాయనిధి నుండి 32,000 వేల రూపాయలు మంజూరైన చెక్కు ను టీపీసీసీ ప్రధానకార్యదర్శి,టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు ఆంగోత్ వెంకటేష్ పవార్ మరియు మాజీ ఎంపీటీసీ దేశ్య నాయక్, మాజీ సర్పంచ్ శ్రీ రమావత్ మోతిరామ్ నాయక్ తో కలసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంగోత్ వెంకటేష్ మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, గ్రామాల్లో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతూ సీఎంఆర్ చెక్కులు కూడా అనునిత్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాము నాయక్, జరుప్ల సీతారాం నాయక్, చంద్రు నాయక్, తదితరులతో కలిసి ఇవ్వడం జరిగింది.

## 293S బస్సు సర్వీస్ పున: ప్రారంభం చేయాలి

### కరాడి శ్రీలత అనిల్ కుమార్



**ఇబ్రహీంపట్నం, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉమెన్స్ కాలేజ్ నుండి సంఘీ నగర్ 293 S బస్సు పున: ప్రారంభించాలని డిపో మేనేజర్ జగన్ కు వినతి పత్రం అందజేసిన తుర్కయంజల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గత పాలకుల నిర్లక్ష్యంతో 293S బస్ సర్వీస్ బంద్ చేశారు . ఈ బస్సు బందుతో తుర్కయంజల్ మున్సిపాలిటీ కి వచ్చి పోయే ప్రజలు రైతులు విద్యార్థులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యం లేక పోవడంతో సంఘీ నగర్ నుంచి ఎల్బీనగర్ వచ్చి అక్కడ నుండి ఇబ్రహీంపట్నం పోయే బస్సులో తుర్కయాంజల్ రావడం జరుగుతుంది కాబట్టి 293S బస్సు సౌకర్యం తక్షణమే ప్రారంభం చేయాలని డిపో మేనేజర్ ను కలసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామని డీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. బస్సు పున: ప్రారంభం చేయకపోతే స్థానిక మహిళలు ప్రజలు రైతులు విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని డిపో మేనేజర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెన్నోజు శ్రీకాంత్ చారి , శంకరయ్య గౌడ్ , మల్లారెడ్డి ,దానయ్య , రాము, దీక్షిత్ స్థానిక నాయకులు తదితరులు తదితరులు ఉన్నారు.

## వనస్థలిపురంలో యోగా దినోత్సవ వేడుకలు






**ఎల్బీనగర్ , జూన్21( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరమని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న బాంబు ట్రీ పార్క్ వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు వనస్థలిపురం డివిజన్ బి అర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ గుప్త ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ. మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యం అని తెలిపారు.మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని కోరారు. చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది తెలిపారు.అలాగే కొద్దిసేపు ఎండలో నిల్చుంటే "విటమిన్ డి" కూడా సంవృద్ధిగా లభిస్తుంది అని తెలిపారు.యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును, ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈ యొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని అన్నారు.ప్రపంచ వైద్య శాస్త్రం కన్నా మన భారతీయ యోగ చాలా గొప్పది. ప్రతిరోజూ యోగ చేద్దాం. ఆరోగ్యవంతులుగా ఉందాం అని అన్నారు . అనంతరం గత 22 సంవత్సరాలుగా యోగ నేర్పిస్తున్న యోగ గురువు గురూజీ శ్రీనివాస్ ని సన్మానించారు. చింతల రవి కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుత ఆధునిక మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగ చేయడం నేర్చుకోవాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ శంకర్,మరియు ఆనంద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 22 జూన్ 2025

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి



**ఇబ్రహీపట్నం , జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దండుమైలారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , ఆర్ కే మైలారం సొసైటీ డైరెక్టర్ దేవదాసు రవీందర్ మృతి చెందారు . దండుమైలారం గ్రామ వార్డు సభ్యులు వారి అకాల మరణం చాలా బాధాకరం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని వారి మృతి పట్ల రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ , సత్తు వెంకటరమణారెడ్డి , ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధత , అంకితభావం కలిగిన ఒక మంచి నాయకుడిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆదర్శ రైతు వెంకట రామయ్యను అభినందించిన రైతు కమిషన్ చైర్మన్

చౌదరిపల్లిలో ఉద్యానవన పైలట్ ప్రాజెక్టుకు సహకరించాలని సూచన



**హైదరాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కాశిమల్లా వెంకట రామయ్య శుక్రవారం బీఆర్కే భవన్‌లో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కూరగాయల సాగులో వినూత్న పద్ధతులు అవలంబించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న వెంకట రామయ్యను ఇటీవల రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే. ఆయన దంపతులతో కలిసి సీఎం ఫోటో దిగారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ, "యాచారం మండలంలోని మూడు గ్రామాలను ఉద్యానవన శాఖ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశాం. అందులో చౌదరిపల్లి గ్రామం ఒకటి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి వెంకట రామయ్య వంటి రైతుల సహకారం అవసరం. ఆయన మిగతా రైతులకు సలహాలు, సూచనలు అందించాలి" అని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆదర్శ రైతుల భాగస్వామ్యం కీలకమని కమిషన్ పేర్కొంది.

# జెడ్పీ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం



**మనోహరబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ యోగా ఆసనాలు చేయించి, యోగాను ప్రతిరోజూ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని, విద్యార్థులు ఒత్తిడిని అధిగమించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహానా సుల్తానా, పి.డి. మంజుల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా జీవనశైలికి మార్గదర్శకం

– తల్లోజు ఆచారి

-ఆమనగల్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం




**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమంగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బీజేపీ నేత తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగం శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు శాంతి, ఆత్మకు శుద్ధిని అందించే జీవనశాస్త్రం. యువత యోగాన్ని అలవర్చుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జాగిరి సాగర్ గౌడ్



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయిని శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు జాగిరి సాగర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఆయనకు పూల మొక్క, శాలువా అందించి ఘనంగా సన్మానించారు. జాగిరి సాగర్ గౌడ్ ప్రస్తుతం 49వ డివిజన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అలాగే తెలంగాణ గౌడ సంఘం కరీంనగర్ తరఫున సేవలందిస్తున్నారు.

# లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్‌గా సంపతి జనార్దన్ రెడ్డి



**ఆమనగల్లు, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యునిగా, అధ్యక్షుడిగా, జోన్ చైర్ పర్సన్‌గా సేవలందించిన లయన్ సంపతి జనార్దన్ రెడ్డి 2025 -26 సంవత్సరానికి రీజియన్ చైర్ పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా పరిధిలోని 12 క్లబ్‌లతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి, మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి, జూలూరి రమేష్ బాబు, సందడి నరేందర్ రెడ్డి, వి. దామోదర్ రెడ్డి, వీరబొమ్మ బిక్షపతి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# హలో జర్నలిస్టు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

-హైదరాబాద్ సచివాలయం మీడియా పాయింట్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేసిన టిఎస్ జేఏ నాయకులు

-జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తూనే ఉంటాం

-రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




**హైదరాబాద్, జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మీడియా లో కొనసాగుతున్న సుమారు 40 వేల మంది జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై నెల 21వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించబోయే హలో జర్నలిస్టు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని యూనియన్లకు అతీతంగా ప్రతి జర్నలిస్టు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను ప్రభుత్వాలు విస్మరించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పైన సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా జారీ చేయాల్సిన అక్రిడేషన్ల గడువు పూర్తయి ఏడాది దాటినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం ఆ ఊసు ఎత్తకపోవడం విచారకరమన్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు పోలీస్ భరోసా కార్డులు అన్ని ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. జర్నలిస్టులు వేరువేరుగా ఉండి ఐక్యమత్యం లేకపోవడంతోనే ప్రభుత్వాలకు అలుసుగా మారిందని ఈ విషయాన్ని అన్ని యూనియన్ కమిటీ సభ్యులు గుర్తు చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో అన్ని కులాలకు అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాలు ఉన్నాయన్నారు. కేవలం జర్నలిస్టులకు మాత్రమే నిలువ నీడ లేకుండా పోయిందని ఇందుకు కారణం జర్నలిస్టులలో ఐక్యమత్యం లేకపోవడమేనని ఇకనైనా ప్రతి జర్నలిస్టు తమ సమస్యల పరిష్కారం కోసం అన్ని యూనియన్లు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంపై ఉద్యమించాడానికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము, రాష్ట్ర నాయకులు రాకేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ ,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీం పాషా, ఇతర జర్నలిస్టు యూనియన్లకు సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు చెస్ బోర్డులు

**వనపర్తి,జూన్ 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు మేరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలకు జులై నుంచి చెస్ బోర్డులు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఫోరం కో-ఆర్డినేటర్ మల్లెల మాధవరెడ్డి తెలిపారు. శనివారం కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ కలిసి విన్నవించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మండలాల వారీగా పాఠశాలల వివరాలు, విద్యార్థుల సంఖ్యను ఫోరం సభ్యులకు అందించాలని ఏఎంఓ మహానందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. చెస్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని చెస్ బోర్డుల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సీసీ కిరణ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం పాఠశాల పునఃప్రారంభానికి దాతృత్వం

**-యోగా దినోత్సవం సందర్భంగా 10 వేల రూపాయల విరాళం అందజేసిన యువజన నాయకుడు**






**ఆమనగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఐదేళ్లుగా మూతపడి ఉన్న గౌరారం ప్రాథమిక పాఠశాల తిరిగి తెరుచుకున్న సందర్భంగా శనివారం పాఠశాలలో పేరెంట్-టీచర్ మీటింగ్ మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పాండు, ఉపాధ్యాయుడు శ్రీనివాసాచారి, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘ నాయకులు హాజరయ్యారు. విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకుడు శ్రీపతి వినోద్ రెడ్డి పాఠశాల పునఃప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ రూ.10,000 విరాళాన్ని ఉపాధ్యాయునికి అందజేశారు. "పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా నా వంతు సహకారం అందిస్తాను" అని తెలిపారు. విద్యాధికారి పాండు మాట్లాడుతూ, "తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ఎలాంటి సందేహం లేకుండా నమ్మకంగా ముందుకు సాగాలి. త్వరలోనే మరొక ఉపాధ్యాయురాలిని నియమిస్తాం. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల ద్వారా ఈ పాఠశాల ఆదర్శంగా మారుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత నోటుపుస్తకాలు, ఉపాధ్యాయుడు రూపొందించిన టేక్ హోమ్ ఫోల్డర్లు, స్కూల్ ప్రాస్పెక్టస్‌లు అందజేశారు. పాఠశాల పునఃప్రారంభం గ్రామస్థాయిలో ఆనందాన్ని కలిగించిందని స్థానికులు పేర్కొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గ ఏఈఆర్వోల సమీక్షా సమావేశం

**బీఎల్‌ఓల శిక్షణపై సమగ్రంగా చర్చించిన ఈఆర్ఓ శ్రీనునాయక్**



**ఆమనగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బూత్ లెవల్ ఆఫీసర్లకు (బిఎల్ఓ) శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఏఈఆర్ లతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం ఆమనగల్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఎన్నికల అధికారి సభావట్ శ్రీను నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ "బీఎల్ఓలు ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారు. వారి శిక్షణ పూర్తిగా నిష్ఠాతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. నియమావళి, విధులపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు శిక్షణ సదస్సులు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. ఈ సమీక్షలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, వెల్దండ, కల్వకుర్తి మండలాల తహసీల్దార్లు ( ఏఈఆర్వోలు) పాల్గొన్నారు. మండలాల వారీగా బిఎల్ఓల జాబితాలు, నియామకాలు, శిక్షణా కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా బిఎల్ఓల నియామకం నుంచి డేటా అప్‌డేట్ వరకు ప్రతి దశలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా అధికారులను ఈఆర్ఓ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో అనవసరమైన తేడాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**-శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు**



**హైదరాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ సచివాలయంలో శనివారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించే ముందు డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, "సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తాను. న్యాయసమ్మతంగా, సమానత్వంతో ముందుకు సాగుతాను" అని పేర్కొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా యోగా దినోత్సవం

**500 మందికి పైగా పాల్గొన్న యోగా శిబిరం**
**- ముగ్గురు గురువులకు ఘన సన్మానం**




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి కపుల్స్ క్లబ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అంబేద్కర్ స్టేడియంలోని హాకీ గ్రౌండ్‌లో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా సభ్యులు, వాకింగ్ క్లబ్ సభ్యులు పాల్గొని యోగాసనాలు చేశారు. ముగ్గురు యోగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై యోగా గురువులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, కార్యదర్శి సుద్దాల వెంకటేష్, ట్రెజరర్ బండ అజయ్ రామ్, జీసీ మెంబర్ బొడ్ల శ్రావణ్, సామా లక్ష్మణ్, తొడుపునూరు తిరుపతి, వంగల పవన్, గుడ్ల శ్రీరాములు, తణుకు కృష్ణ, కొలిపాక శీను, కైలాస నవీన్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్సాహంగా యోగా దినోత్సవం

**అన్ని పార్టీల నేతలతో కలిసి యోగాసనాలు చేసిన అధికారులు**




**ఆమనగల్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుసుమ మాధురి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ ఉమాపతి గౌడ్ మండల అధికారులకు, సిబ్బందికి, రాజకీయ పార్టీల నాయకులకు వృక్షాసన, వజ్రాసన, ప్రాణాయామం, ఓంకారం వంటి ఆసనాలను ప్రదర్శిస్తూ వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని, ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్, నాయకులు విజయ్, విజయ్ రాథోడ్, బిఆర్ఎస్ నేత అర్జున్ రావు, బీజేపీ నాయకుడు ఒగ్గు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా అందరూ పాల్గొన్న ఈ యోగా కార్యక్రమం ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో విశేషంగా నిలిచిందని ఎంపీడీఓ తెలిపారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

**-జీయర్ స్వాముల ఆశీస్సులతో వేలాదిగా పాల్గొన్న ప్రజలు**





**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వికాస తరంగిణి, ప్రజ్ఞ వికాస్ సంస్థల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్‌లో శనివారం ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో, శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. యోగ మాస్టర్ భాస్కర్ సూర్య నమస్కారాలు, వృక్షాసనం, త్రికోణాసనం, గోముఖాసనం, ప్లవనాసనం, బస్మిక, కపాలభాతి, అనులోమ విలోమ, శవాసనం వంటి ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆహార నియమాలు, ఆరోగ్య పరిరక్షణ, జీవన విలువలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, జోనల్ అధ్యక్షుడు గౌతమ్ రావు, ప్రజ్ఞ వికాస్ సెక్రటరీ యాద కిషన్, కోశాధికారి సిరికొండ వెంకటేశం, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు వంశిధర్ రావు, శాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్, సీవిఎం చాట్ల శ్రీధర్, ఎస్ఆర్ జోనల్ ఇంచార్జి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, కళాశాలల యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

**ముగ్గురు యోగా గురువులకు సన్మానం**




**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కేఈఎస్ గార్డెన్స్‌లో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు యోగాసనాలు చేసి, ముగ్గురు యోగా గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు "జై వాసవి - జై జై వాసవి" నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత, కార్యదర్శి వంగల రజిత, సామ జ్యోతి, నందిని శంకర్, పద్మ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది క్లబ్ సభ్యులు యోగా సాధనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కౌశిక్ రెడ్డి అరెస్టుపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

**తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసిన జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు**



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేసి వరంగల్‌కు తరలించిన ఘటనపై బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు తీవ్రంగా స్పందించారు. "సంక్షేమ పథకాలపై ప్రశ్నించినందుకే తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేశారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనం" అని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులను భయపెట్టేందుకు కుట్రలు జరుగుతున్నా, పార్టీ క్యాడర్ ఏ పరిణామానికైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# చైతన్యపురిలో రూ.1.06 కోట్లతో సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి శ్రీకారం



**కరీంనగర్, జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

చైతన్యపురి డివిజన్ లో రూ.1 కోటి 06 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం 57వ డివిజన్ లోని విజేత సూపర్ మార్కెట్ వద్ద 45 లక్షల 20 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు చైతన్యపురిలోని బేతల్ చర్చి సమీపంలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను, విజేత సూపర్ మార్కెట్ సమీపంలో 33 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆర్సీసీ శ్లాబ్ కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా పనులన్నీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నిధులతోనే చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌నగర్‌లో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం

**బీజేపీ నేతలతో ప్రజల ముచ్చట్లు – అభివృద్ధిపై చర్చ**



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మోదీ పాలనలో 11 ఏళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు కరీంనగర్ సౌత్ జోన్ 12వ డివిజన్ భగత్‌నగర్‌లో శనివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, రామకృష్ణారెడ్డి, బొడ్ల శ్రవణ్, తిప్పారపు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గాల్లో కాలి నేలకూలిన హాట్ బెలూన్.. బ్రెజిల్‌లో 8 మంది దుర్మరణం

**రియోడి జనెరియో, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆకాశంలో ఉండగా, హాట్ ఎయిర్ బెలూన్‌కు నిప్పంటుకుని కింద కూలిన ప్రమాదంలో 8 మంది మరణించిన ఘటన బ్రెజిల్‌లో శనివారం చోటుచేసుకుంది. శాంత కతర్నియా జిల్లాలో చోటుచేసుకున్న ఈ దృశ్యానికి సంబంధించిన వీడియోను స్థానిక వార్తా సంస్థ జీ1 విడుదల చేసింది. దాని ప్రకారం భారీగా ఎగసిన మంటల్లోంచి పొగలు వస్తుండగా, ఆకాశం నుంచి దూసుకు వచ్చిన బెలూన్ నేలపై పడింది.ప్రమాద సమయంలో 21 మంది బెలూన్‌లో ఉండగా, వారిలో 8 మంది మరణించారని, గాయపడిన 13 మందిని దవాఖానలకు తరలించినట్టు మిలిటరీ ఫైర్ బ్రిగేడ్ తెలిపింది. ప్రమాదానికి కారణం తెలియరాలేదని, దీనిపై దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు. జూన్ నెలలోసెయింట్ జాన్ వంటి క్యాథలిక్ గురువుల ఉత్సవాల సందర్భంగా ఈ హాట్ బెలూన్‌లపై పౌరులు ఎక్కువగా ప్రయాణిస్తూ ఉంటారు.

# పాపిశెట్టి రాముకి పాలమూరు మట్టిమాణిక్యం అవార్డు

**–27 ఏళ్ల నిరంతర సేవా యాత్రకు గుర్తింపు**
**–ఎంపీ మల్లు రవి, జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సత్కారం**



**నాగర్ కర్నూల్, జూన్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సామాజిక సేవకే ధ్యేయంగా నిస్వార్థంగా 27 సంవత్సరాలుగా ప్రజల్లో కలిసి జీవిస్తున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము పాలమూరు మట్టిమాణిక్యం అవార్డుతో సత్కరించబడ్డారు. జెఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జమ్ముల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న వారికి ఇచ్చే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఈ సంవత్సరం రాముని వరించింది. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలో, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పాపిశెట్టి రాముకి అవార్డు అందజేశారు. జెఎస్ఆర్ ఫౌండేషన్ తరఫున సమాజంలో సేవా భావాన్ని ప్రోత్సహించాలన్న సంకల్పంతో ఈ అవార్డును ప్రతి సంవత్సరం సమర్పిస్తున్నారు. సేవలే ధ్యేయంగా పాపిశెట్టి రాము విద్య, ఆరోగ్యం, సామాజిక సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తూ, పల్లె ప్రజలలో విశ్వాసాన్ని కలిగించిన వ్యక్తిత్వం కలవారు. సామాజిక మార్పుకు మార్గదర్శకంగా నిలుస్తూ, పేద ప్రజలకు అండగా నిలిచారు. గ్రామీణ యువతను స్ఫూర్తిపొందించే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవార్డుతో తన సేవల పట్ల సమాజం చూపిన మన్ననకు రాము కృతజ్ఞతలు తెలిపారు. "ఇది కేవలం నాకు లభించిన గౌరవం మాత్రమే కాదు, గ్రామీణ సేవాకార్యంలో నిమగ్నమై ఉన్న ప్రతి వ్యక్తికి సమాజం ఇవ్వగల స్ఫూర్తిదాయక గుర్తింపు" అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు, అభిమానులు భారీగా హాజరై పాపిశెట్టి రాముని అభినందించారు.

# తీగల వంతెన పనుల నాణ్యత పై, అవినీతిపై విజిలెన్స్ విచారణ స్వాగతిస్తున్నాము

**అవినితిలో భాగస్వామ్యులైన ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి – సిపిఐ**



**కరీంనగర్, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నగర శివారు లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన తీగల వంతెన నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయని దీనిపై సిపిఐ ఆధ్వర్యంలో అనేకసార్లు పోరాటాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా నిన్న తీగల వంతెన నాణ్యత ప్రమాణాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ జరిపించడానికి స్వాగతిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి నగర సహాయ కార్యదర్శిలు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తీగల వంతెనకు మొదట 80 కోట్లు కేటాయించగా అవి సరిపోవని బిఆర్ఎస్ నాయకులు అప్పటి మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ 224 కోట్ల పైగా నిధులు కేటాయించి నిర్మాణం పూర్తికాకముందే ప్రారంభించిన కొన్ని రోజులకే రోడ్డు పగుళ్లు రావడం , లైట్లు వెలగకపోవడం , ఒక బ్రిడ్జ్ కొంతమేర కుంగిపోవడం లాంటి సంఘటనలు జరిగాయని హడావుడిగా గత ప్రభుత్వం ఈ తీగల వంతెన నిర్మాణం చేసి నేటికీ కూడా నిత్యం ఏదో ఒక చోట నాణ్యత లోపించి మళ్లీ పనులు జరుగుతున్నాయని తీగల వంత నిర్మాణంలో జరిగిన అవినీతి అక్ర అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులైన కాంట్రాక్టర్ ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఈ యొక్క తీగల వంతెన నిర్మాణంలోకోట్ల రూపాయలఅవినీతి జరిగిందని ఇందులో స్థానిక ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్ అక్రమాలు చేశారని వీరిని కూడా విజిలెన్స్ అధికారులు పిలిచి విచారణ జరిపించాలని వారు కోరారు. కరీంనగర్ నగర ప్రజలకు తీగల వంతెన రెండు వైపులా అందుబాటులోకి తీసుకురావాలని లైట్లు వెలిగేలా నగర పాలక సంస్థ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు డిమాండ్ చేశారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడతాం

**-కేంద్ర మంత్రి బండి, ఎమ్మెల్యే కవ్వంపల్లి పునరుద్ఘాటన**



**తిమ్మాపూర్, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజకీయాలకు అతీతంగా మానకొండూర్ నియోజవర్గ అభివృద్ధికి పాటుపడతానని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని 75 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డును వారిద్దరు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలని, అభివృద్ధికి రాజకీయాలు అడ్డం కాకూడదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితో కలిసి అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు.ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గన్నేరువరం – కరీంనగర్ మధ్య దూరభారాన్ని తగ్గించేందుకు మానేరుపై బ్రిడ్జి నిర్మించే విషయమై కేంద్ర రోడ్డు రవాణా రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరినట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఢిల్లీ వచ్చినప్పుడు కూడా సదరు మంత్రిని కలిశామని ఆయన గుర్తు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలు వేరైనప్పటికీ అభివృద్ధి విషయంలో ఇద్దరం అన్నదమ్ముల మాదిరిగా కలిసి పని చేస్తామన్నారు. కరీంనగర్ ఎంపీ లాడ్స్ నుంచి సింహభాగం మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. నియోజవర్గానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల గురించి అడిగిన తడవుగానే నిదులు మంజూరు చేస్తున్నారని, అభివృద్ధి విషయంలో బండి తనదైన ముద్ర చూపిస్తున్నారని కవ్వంపల్లి కొనియాడారు. గన్నేరువరం నుంచి కరీంనగర్ వెళ్లేందుకు రహదారి మార్గం సరిగా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదంలో క్షతగాత్రులను, పాముకాటు గురైన వారిని, ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించేందుకు దూరభారం ఎక్కువ కావడంతో సకాలంలో చేర్పించలేక ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని ఆయన చెప్పారు. గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి నుంచి ఎల్గందల్ వరకు మానేరుపై వంతెన నిర్మించడం వల్ల 25 కిలో మీటర్ల దూరం తగ్గుతుందన్నారు. మానేరుపై వంతెన నిర్మించడం ద్వారా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇందుకు అవసరమైన నిధులు గడ్కరీ ద్వారా మంజూరు చేయించాలని ఆయన కేంద్ర మంత్రి బండిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మంజుల భార్గవి, ఓఈ సురేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, గుంటి భూమయ్య,పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**-మానకొండూర్ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**



**తిమ్మాపూర్, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నౌసియా సుల్తానా-గౌస్ పాషా దంపతులు చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నుస్తులాపూర్ గ్రామానికి 29 ఇళ్లు మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, అంతేకాకుండా నిర్దేశిత గడువులోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా సిరిగినేని కొండల్ రావు తమ గ్రామానికి అదనంగా మరో 25 ఇళ్లు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్యే పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, శ్రీగిరి రంగారావు, కొత్త రాజిరెడ్డి, చిరంజీవి, చింతల లక్ష్మారెడ్డి, గుజ్జ రవీందర్ రెడ్డి,తాజుద్దీన్, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.
బాలయ్యపల్లిలోనే పంచాయతీ భవన నిర్మాణం
తిమ్మాపూర్ మండలంలోని బాలయ్యపల్లి, సాయబ్ పల్లి లతో నూతనంగా ఏర్పాటయిన గ్రామపంచాయతీలో పంచాయతీ భవన నిర్మాణం ఎక్కడ చేపట్టాలనే విషయంలో ఇరు పల్లెల్లో కొనసాగుతున్న వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం బాలయ్యపల్లిలో ఇరు పల్లెలకు చెందిన పెద్దలతో మాట్లాడి బాలయ్యపల్లిలోనే భవన నిర్మాణం చేపట్టాలని నిర్దేశించారు. ప్రధాన రహదారికి చేరువలో బాలయ్యపల్లి ఉండటం వల్ల గ్రామపంచాయతీ నూతన భవనాన్ని అక్కడే నిర్మిస్తే ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా సౌకర్యవంతంగా కూడా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. దీంతో గ్రామపంచాయతీ భవనం ఎక్కడ నిర్మించాలనే వివాదానికి తెరపడినట్టయింది.

# ప్రాథమిక వైద్యం మరింత బలోపేతం

**-తోటపల్లి పీహెచ్సీ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**బెజ్జంకి, జూన్ 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రాథమిక వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో కోటి 56 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆస్పత్రుల్లో మందులు, వ్యాక్సీన్లు అందుబాటులో ఉంచిందన్నారు.ప్రాథమిక వైద్యాన్ని మరింత మెరుగుపర్చడమే కాకుండా వైద్య సేవలు మరింత విస్తరింపజేస్తోందన్నారు. ఈ క్రమంలోనే వైద్య,ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణతేజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, బెజ్జంకి దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైర సంతోష్, పులి సంతోష్, ఆర్. మల్లికార్జున్, పర్స సంతోష్, బండపల్లి రాజు, రావుల నర్సయ్య, సందీప్, సాదిక్, మధుసూదన్ రెడ్డి, సంపత్ రెడ్డి, కుమార్, బండారి రమేశ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం బెజ్జంకి మండలంలో సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వడ్లూరు గ్రామంలో నిర్మించిన అంగన్వాడి నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు.అలాగే గాగిల్లాపూర్ గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో నిర్మించిన సైన్స్ ల్యాబ్ గదిని ప్రారంభించారు. అంతే కాకుండా బెజ్జంకి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో సైన్స్ ల్యాబ్, కస్తూర్బా స్కూల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు మంజూరు చేశారు. ఈ మండలానికి 16వ విడత కింద 55 మంది లబ్ధిదారులకు 17,59,400 రూపాయలు మంజూరు కాగా, శనివారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.

# ఆత్మ -పరమాత్మ ఏకత్వమే యోగం

**- వనమాల రాజేశ్వర్**



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం కోతిరాంపూర్ గిద్దె పెరుమాళ్ళ గ్రౌండ్‌లో ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాచార్యులు వనమాల రాజేశ్వర్ మాట్లాడుతూ, "యోగం అనేది అష్టాంగ మార్గంతో కూడినది. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యానం, సమాధి లతో కూడిన యోగ సాధన ద్వారా మనస్సు, బుద్ధి, శరీరాన్ని ఏకీకృతం చేసి ఆత్మలో పరమాత్మను కలిపే సాధన" అని వివరించారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలు, ఆసనాలు, ముద్రలు, ప్రాణాయామాలు ప్రదర్శించడంతో పాటు వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు సి.ఎ. డి. నిరంజనా చారి మాట్లాడుతూ, "యోగం మన జీవితంలో భాగంగా మారాలి. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటూ నియమాలతో జీవితం ఆనందమయం చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ విభాగ కార్యవాహ పాక సత్యనారాయణ, కార్యదర్శి కామారపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్, సమితి సభ్యులు, సంఘ్ కార్యకర్తలు, పురప్రముఖులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం: దావునూరి మురళి

**ఏబిజిపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా**



**కరీంనగర్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఏబిజిపి) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త దావునూరి మురళి మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన జీవితం కోసం యోగా అనివార్యం. యోగాన్ని జీవితంలో భాగంగా చేసుకుంటేనే ఆరోగ్య భారత్ సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. యోగా ద్వారా భారత్ విశ్వగురుత్వాన్ని చాటిందని, ప్రపంచ దేశాలను ఏకం చేసే సత్తా భారత్‌దేనని అభిప్రాయపడ్డారు. యోగ మాస్టర్ సాయిలు యోగాసనాలు నేర్పిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబిజిపి బాధ్యులు నాగమల్ల సురేష్, నలువాలా రాజేందర్, జి. సత్యనారాయణ రావు, శ్రీధర్, రాంమోహన్, డి. శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, డి. సంతోష్, ఐలయ్య, రాంరెడ్డి, శోభరాణి, ఉదయ, సుమలత, అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో అక్రమ ఫీజు వసూలు, నిబంధనల ఉల్లంఘనపై పిడిఎస్యు ఆగ్రహం




**కల్వకుర్తి, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని ఆరోపిస్తూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ, "శ్రీ చైతన్య పేరుతో అనుమతి తీసుకుని, 'టెక్నో కరికులం' పేరుతో బోర్డు పెట్టి నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ నడుపుతున్నారు" అని ఆరోపించారు. ఈ మేరకు ఎంఈఓకు ఫిర్యాదు చేయగా, అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీలో పాఠ్యపుస్తకాలతో పాటు నోట్‌బుక్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, ఎంఆర్పీ రేటు లేకుండా నర్సరీ విద్యార్థులకు రూ.3,000కి పుస్తకాలు అమ్ముతున్నట్లు, అలాగే గ్రౌండ్ సదుపాయం సరిగా లేనట్లు గుర్తించారు. బోర్డు మార్చకపోతే, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కార్తీక్, నితిన్, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ నేతలు

**-కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్**
**-వంశీకృష్ణ అభివృద్ధి పథకాలకు అడ్డంకులు సృష్టించొద్దు**



**అమ్రాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు విస్తరణ పనుల కోసం ఇటీవల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. "కొంతమంది ఆస్తులు కోల్పోతుండటంతో వారిని ఒప్పించే ప్రక్రియలో ఆలస్యం జరిగింది. కానీ బీజేపీ నేతలు అభివృద్ధిని అడ్డుకునేలా వ్యవహరిస్తున్నారు" అని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించినా, వివేకానంద విగ్రహాన్ని అక్కడే ఉంచడం రాజకీయ లబ్ధికే నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో లాభపడాలనే ఉద్దేశంతో బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. మతిస్థిమితం కోల్పోయినట్లు మాట్లాడుతున్నారు" అని రాజగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హాస్పిటల్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమ్రాబాద్‌కు తీసుకువచ్చిన ఘనత వంశీకృష్ణదేనని గుర్తు చేశారు. ఇప్పటికీ నల్లమల డిక్లరేషన్ ద్వారా అమ్రాబాద్, పదర్ మండలాలతో పాటు అచ్చంపేట నియోజకవర్గం మొత్తానికి సోలార్ మోటార్లను అందించే పైలట్ ప్రాజెక్టు అమలు చేయడానికి వంశీకృష్ణ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పురుమురి రాజు, మైలారాం వెంకటయ్య, దుమర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య నగర్ బాధితులకు భరోసానిచ్చిన జూపల్లి భాస్కరరావు

**ఇళ్లను కోల్పోయిన కుటుంబాలకు రూ.3.40 లక్షల విలువైన సహాయం**



**చారకొండ, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చారకొండ మండలంలోని సిరసనగండ్ల గుట్ట ప్రాంతంలో ఉన్న అయోధ్య నగర్‌లో పేదల ఇళ్లను నోటీసులు లేకుండే 19వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు పోలీసుల బందోబస్తుతో కూల్చివేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రతి కుటుంబానికి పది వేల రూపాయల నగదు, 25 కేజీల బియ్యం అందజేసి, మొత్తం రూ.3.40 లక్షల విలువైన సహాయం చేశారు. "ఇళ్లను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తాం. ప్రభుత్వం స్పందించకపోయినా మేము మీతో ఉన్నాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యతం శ్రీను, శారదా, మాజీ జెడ్పీటీసీ రవితేజ, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, పసుల శ్రీనివాస్, ఎర్రవెల్లి సర్పంచ్ సాయి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇదిరే రవీందర్, యూత్ అధ్యక్షుడు చండీశ్వర్, పిఎసిఎస్ డైరెక్టర్ బొమ్మరామోని రమేష్, కమలాకర్ రావు, కేశమోని మధు, డి. కొండల్ కృష్ణ, గోపాల్, సరిరాం నాయక్, జూంలాల్ నాయక్, యువ నాయకులు రియాజ్, కృష్ణ రామస్వామి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడుల్ని ఆపమని ఇజ్రాయెల్‌ను ఒప్పించడం అసాధ్యం

– డొనాల్డ్ ట్రంప్



**న్యూఢిల్లీ జూన్ 21 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. తొమ్మిది రోజులుగా రెండు దేశాలూ ఒకరిపై ఒకరు క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఇక ఉద్రిక్తతలను తగ్గించేందుకు అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ( కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై దాడులను ఆపమని ఇజ్రాయెల్‌ను ఒప్పించడం ప్రస్తుతానికి సాధ్యం కాదన్నారు న్యూజెర్సీలో మీడియాతో ట్రంప్ మాట్లాడారు. 'ఇరాన్‌పై సైనిక కార్యకలాపాలను ఆపమని ఇజ్రాయెల్‌ను ఒప్పించడం ప్రస్తుతానికి సాధ్యం కాదు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ అద్భుతంగా దాడులు చేస్తోంది. ఇరాన్ దాడులు మాత్రం పేలవంగా ఉన్నాయి. ఇలాంటి సమయంలో దాడులు ఆపమని ఇజ్రాయెల్‌ను అభ్యర్థించడం కష్టమని నేను భావిస్తున్నా' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ఆ ముగ్గురు ఉద్యోగులను తొలగించండి..

ఎయిర్ ఇండియాకు డీజీసీఏ కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ జూన్ 21 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది.అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు.

## కొనసాగుతున్న ఆపరేషన్ సింధు

-ఇరాన్ నుంచి మరో 310 మంది విద్యార్థులు రాక



**న్యూఢిల్లీ జూన్ 21 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఇందులో భాగంగా మరో ప్రత్యేక విమానం టెహ్రాన్ నుంచి శనివారం సాయంత్రం న్యూఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకుంది. ఇందులో 310 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వారి కుటుంబ సభ్యులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. దీంతో 827 మంది భారతీయులను ఇప్పటివరకూ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. యుద్ధం, ఉద్రిక్తతల నడుమ తమకు సురక్షితంగా తీసుకువచ్చిన భారత ప్రభుత్వానికి విమానాశ్రయానికి చేరుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుంచి తమను తరలించేటప్పుడు చక్కటి వసతి, లంచ్, డిన్నర్ వంటివన్నీ సకాలంలో అందించారని, తిరిగి స్వదేశానికి రావడం సంతోషంగా ఉందని అల్మాస్ రిజ్వి అనే స్టూడెంట్ తెలిపారు. ఇండియన్ ఎంబసీ ఎంతో సాయం చేసిందని, బారత ప్రభుత్వం తమపట్ల చాలా శ్రద్ధ తీసుకుందని చెప్పారు., ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఈనెల 20వ తేదీన ఇరాన్ నుంచి 290 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నారు. ఇరాన్ ప్రభుత్వం భారతీయుల కోసం గగనతలాన్ని తెరవడంతో పాటు అక్కడి నుంచి విమానాల ద్వారా సుమారు వెయ్యి మంది భారతీయులను తరలించేందుకు అనుమతించింది. దీనికి ముందు జూన్ 19న 110 మంది భారతీయ విద్యార్థులు అర్మేనియా, దోహా మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు.

# మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపర్చడం వెనుక పెద్ద కుట్ర





-అన్యమతంలోకి మార్చడమే వారి లక్ష్యం
-హిందూ ధర్మంపై దాడిని తిప్పికొట్టండి
-రామచంద్రమిషన్ చేస్తున్న సేవలు భేష్...
-యోగా... ప్రపంచానికి మోదీ అందించిన మహా 'యోగం'
-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
-కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో, తిమ్మాపూర్ రామచంద్రమిషన్ లో యోగా వేడుకులకు హాజరు

**కరీంనగర్, జూన్ 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపరుస్తూ ఆంధ్రాలో కొందరు చేస్తున్న వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందని కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇట్లాంటి వ్యాఖ్యలతో హిందూ మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి అన్యమతంలోకి మార్చుకోవాలనే కుట్ర జరుగుతోందన్నారు. ఇది ముమ్మాటికీ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈరోజు మధ్యాహ్నం మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా వేడుకలకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అన్ని టెన్షన్లు దూరం చేసిన మానసిక ప్రశాంతత కలిగించే శక్తి యోగా, ధ్యాన ప్రక్రియలకు ఉందని చెప్పారు. ఈ విషయంలో రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. హిందూ ధర్మ రక్షణ కోసం రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఉదయం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి మోదీయేనని కొనియాడారు. "ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన 2014లో ఇదే రోజున(జూన్ 21) ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా 'యోగా' గొప్పతనాన్ని, యోగావల్ల జరిగే మేలును వివరిస్తూ 'అంతర్జాతీయ యోగా డే' నిర్వహించాలని ప్రతిపాదించిన నాయకుడు మోదీ. ఆయన కృషివల్లే ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' జరుపుకోవాలని ప్రకటించింది. ఇయాళ ప్రపంచలోని 200 దేశాలకుపైగా ప్రజలు యోగా దినోత్సవాలు జరుపుకుంటున్నారంటే మోదీ చేసిన కృషి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఉన్న నిబద్ధతే కారణం"అని పేర్కొన్నారు. "ఇయాళ ప్రపంచంలో ఏ దేశాల మధ్య చూసినా ఉద్రిక్త పరిస్థితులే కన్పిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాలతోపాటు పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద చర్యలతో ప్రపంచమంతా ఆందోళన చెందుతోంది. ఇటువంటి తరుణంలో దేశాల మధ్య, మనుషుల మధ్య వైరం తగ్గించడానికి 'యోగా' ఎంతో మేలు చేస్తుంది. టెన్షన్లను దూరం చేసి మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించే సాధనమే యోగా. యోగ అంటే సాధన చేయడం.. అంతిమంగా మానవత్వాన్ని సాధించడమే యోగా లక్ష్యం. ప్రపంచమంతా మానవత్వం పరిమళిస్తే ఇక యుద్ధాలకు తావే ఉండదు. అంతటి గొప్ప శక్తిని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి అందించిన మహా'యోగమే యోగా..' అని తెలిపారు. "పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతూ బీపీ, షుగర్ వంటి అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నాం. యోగాతో వాటిని దరి చేరనీయకుండా చేయవచ్చు. సంవత్సరంలో ఒకరోజు మాత్రమే యోగా చేసి చేతులు దులుపుకునేందుకు ఇది పెళ్లిరోజో, పుట్టినరోజో కాదని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం బాగుండాలంటే, టెన్షన్ ను జయించాలంటే నిత్య సంతోషంగా ఉండాలంటే ప్రతిరోజు యోగాను మన జీవితంలో తప్పనిసరిగా భాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది"అని అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో
# బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరిక

-"ప్రజా సంక్షేమమే మా లక్ష్యం"
- కాంగ్రెస్ కండువా కప్పుకున్న నేతలు



**అమ్రాబాద్, జూన్ 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండలానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోలి శివ, మండల ఉపాధ్యక్షుడు కుమార్ గౌడ్, యువ నాయకులు కంచర్ల అంజి, ఆంజనేయులు తదితరులు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తెలంగాణలో బీజేపీకి భవిష్యత్తు లేదు. పార్టీలో గుర్తింపు లేక, స్థానిక నాయకుల ఒత్తిడిని తట్టుకోలేక పార్టీకి రాజీనామా చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయి. అందుకే పార్టీలకు అతీతంగా ప్రజా పాలనకు మద్దతుగా కాంగ్రెస్‌లో చేరుతున్నాం" అని తెలిపారు. తెలంగాణ తల్లి సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ లింగం గౌడ్, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ తిరుపతయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు జాల మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు గోలి మల్లేష్, యూత్ కాంగ్రెస్ నేతలు సాజిద్, మామ సమీ, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి

**వనపర్తి జూన్ 21 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారంజిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒకనాటి విద్యార్థిగా ముల్కీ ఉద్యమములో 1969 ఉద్యమములోఉద్యమపంతులుగా అనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వని ఆరిపోకుండా మూడు దశాబ్దాలపాటు రాష్ట అభిలాషను సజీవంగా ఉంచిన తెలంగాణ కర్మయోగి, నిస్వార్థ, నిడంబర,విశ్వమానవ తేజోమూర్తి, కె.సి.ఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణ ఉద్యమానికి దశాబ్దంపైగా సైదాంతిక ఊపిరులూదిన తెలంగాణ జ్ఞాన శిఖరం ఆచార్య జయశంకర్ అని నిరంజన్ రెడ్డి కొనియాడారు ఈ



కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్నందిమల్ల. అశోక్,ప్రధాన కార్యదర్శిగంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్, స్టార్.రహీమ్, సూర్యవంశం.గిరి .చిట్యాల.రాము ,మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ జడ్పిటిసి భీమన్న,మాజీ ఎం.పి.పిలు,సంధ్య తిరుపతయ్య ,సేనాపతి, శివరాం రెడ్డి మతీన్,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## భారత్‌లో తొలి టెస్లా షోరూం..

### జూలై నుంచి మోడల్ వై ఈవీల అమ్మకాలు..!



ఎలక్ట్రానిక్ కార్ల తయారీలో దిగ్గజంగా పేరొందిన టెస్లా కంపెనీ భారత్‌లో అడుగుపెట్టనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించేందుకు టెస్లా యాజమాన్యం సిద్ధమవుతోంది. జూన్‌లో ముంబై కేంద్రంగా 'మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ' కార్లను అమ్మేందుకు సన్నాహకాలు చేస్తోంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని న్యూయార్క్‌లోని బ్లూమ్‌బర్గ వార్తా కథనం పేర్కొంది.ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడిందని సదరు మీడియా సంస్థ తెలిపింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ.అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా, అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం , వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువలో ట్రేడ్ అవుతున్నాయి. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 21న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 00, 470కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 090కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర ఈ రోజు దాదాపు రూ.600 వరకు తగ్గిందిఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 00, 620కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 92, 240కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 00, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 090కి చేరింది. వెండి ధరలు కేజీకి రూ. 100 మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.



**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 1, 00, 470, రూ. 92, 090
విజయవాడలో రూ. 1, 00, 470, రూ. 92, 240
ఢిల్లీలో రూ. 1, 00, 620, రూ. 92, 660
ముంబైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
వడోదరలో రూ. 1, 00, 520, రూ. 92, 140
కోల్‌కతాలో రూ. 1, 00, 470, రూ. 92, 090
చెన్నైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
బెంగళూరులో రూ. 1, 00, 470, రూ. 92, 090
కేరళలో రూ. 1, 00, 470, రూ. 92, 090
పుణెలో రూ. 1, 00, 470, రూ. 92, 090

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)**

హైదరాబాద్‌లో రూ. 1, 19, 900
విజయవాడలో రూ. 1, 19, 900
ఢిల్లీలో రూ. 1, 09, 900
చెన్నైలో రూ. 1, 19, 900
కోల్‌కతాలో రూ. 1, 19, 900
కేరళలో రూ. 1, 19, 900
ముంబైలో రూ. 1, 09, 900
బెంగళూరులో రూ. 1, 09, 900
వడోదరలో రూ. 1, 09, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 09, 900

## ఆ బజాజ్ బండిపై బంపర్ ఆఫర్..

### -నమ్మలేని డిస్కౌంట్ ఇదే..!

బజాజ్ ఆటో తన ఫ్రీడమ్ 125 సీఎన్‌జీ బైక్ దేశంలో ఓ సంచలనం సృష్టించింది. ఫ్రీడమ్ 125 సీఎన్‌జీ మోటార్ సైకిల్లో 125 సీసీ సాంప్రదాయ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. అంతే కాక సీటు కింద ఉన్న సీఎన్‌జీ ట్యాంక్‌తో వస్తుంది. రెండు కిలోల సీఎన్‌జీ ట్యాంక్ 2 లీటర్ పెట్రోల్ ట్యాంక్‌తో కలిపి ఇతర 125 సీసీ మోడళ్లతో పోలిస్తే కొంచెం బరువు ఎక్కువగా ఉంటుంది. ఈ ఇంజిన్ 9.4 బీహెచ్‌పీ పవర్, 9.7 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. బజాజ్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్రీడమ్ 125




సాంప్రదాయ 125 సీసీ పెట్రోల్ మోటార్ సైకిళ్లతో పోలిస్తే నిర్వహణ ఖర్చులను 50 శాతం వరకు తగ్గిస్తుంది. సీఎన్‌జీతో పని చేసేటప్పుడు మైలేజ్ 102 కిమీ ఇస్తుంది. అలాగే పెట్రోల్‌ను ఉపయోగించి వినియోగిస్తే 64 కిమీ మైలేజ్ ఇస్తుంది.ఫ్రీడమ్ 125 సీఎన్‌జీతో మాత్రమే 200 కిమీ వరకు ప్రయాణించవచ్చు. పెట్రోల్ ట్యాంక్ అదనంగా 130 కిమీని అందిస్తుందని ఫలితంగా మొత్తం 330 కిమీ పరిధి లభిస్తుందని బజాజ్ పేర్కొంది. తాజాగా ఈ బైక్‌పై బజాజ్ కంపెనీ 5,000 తగ్గింపును ప్రకటించింది. ఈ సమాచారాన్ని కంపెనీ తన సోషల్ మీడియాలో ప్రకటించింది. ఈ ధర తగ్గింపు మోటార్ సైకిల్‌కు సంబంధించిన బేస్ వేరియంట్ అయిన ఎన్‌జీ04 డ్రమ్ వేరియంట్‌కు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇది శాశ్వత ధర తగ్గింపు అని బజాజ్ ప్రకటించలేదు. కాబట్టి కొన్ని రోజుల తర్వాత కంపెనీ ఈ ఆఫర్‌ను తొలగించే అవకాశం ఉంది.

## రెండోరోజు ముగిసిన ఆట..

## ఇంగ్లండ్ స్కోరు 209/3

భారత్‌తో ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో రెండోరోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సరికి ఇంగ్లండ్ మూడు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఓలి పోప్ (100), హ్యారీ బ్రూక్ క్రీజులో ఉన్నారు. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులకు ఆలౌట్ అయ్యింది. యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ సెంచరీలతో కదం తొక్కగా.. కేఎల్ రాహుల్ 42 పరుగులు చేశాడు. వీరు మినహా మరే బ్యాట్స్‌మెన్ ఆకట్టుకోలేకపోయారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, బుమ్రా డకౌట్ అయ్యారు. జోష్ టంగ్, బెన్ స్టోక్స్‌కు చెరో నాలుగు వికెట్లు దక్కాయి. బ్రైడన్ కార్సే, షోయబ్ బషీర్ చెరో వికెట్ దక్కింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే బుమ్రా షాక్ ఇచ్చాడు.




ఓపెనర్ జాక్ క్రాలే (4) అవుట్ అయ్యాడు. మరో ఓపెనర్ బెన్ డకౌట్, ఓలి పోప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. డకెట్ 94 పరుగులు చేసిన బంతుల్లో 62 పరుగులు చేసి బుమ్రా బౌలింగ్‌లోనే అవుట్ అయ్యాడు. మరో వైపు ఓలి పోప్ టీమిండియా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతూ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత వెంటనే 206 పరుగుల వద్ద జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో జో రూట్ (28 పరుగులు) అవుట్ అయ్యాడు. బుమ్రా వేసిన బంతిని ఆడిన జో రూట్ స్లిప్‌లో కరుణ్ నాయర్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. మూడో వికెట్‌కు పోప్‌తో కలిసి 79 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 58 బంతుల్లో రెండు ఫోర్ల సహాయంతో 28 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రాకే మూడు వికెట్ల దక్కాయి.

## భారత జట్ల నిష్క్రమణ!.. ఎఫ్ఐహెచ్ ప్రొలీగ్

**అంట్వెర్ప్(బెల్జియం)**


ప్రతిష్టాత్మక ఎఫ్ఐహెచ్ లీగ్‌లో భారత పురుషుల, మహిళల హాకీ జట్లు దాదాపు నిష్క్రమించాయి. శనివారం జరిగిన తమ 10వ మ్యాచ్‌లో భారత పురుషుల జట్టు 3-6 తేడాతో బెల్జియం చేతిలో ఘోర ఓటమి ఎదుర్కొంది. బెల్జియంకు ఏ దశలోనూ పోటీనివ్వలేకపోయిన టీమ్ఇండియా మూల్యం చెల్లించుకుంది. దీంతో టోర్నీలో 15 మ్యాచ్‌లాడిన భారత్ ఐదు గెలిచి పదింటిలో ఓడి ప్రస్తుతం 15 పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతున్నది.మ్యాచ్ విషయానికొస్తే భారత్ తరఫున దిల్‌ప్రీత్‌సింగ్, మన్‌దీప్‌సింగ్, అమిత్‌రోహిదాస్ ఒక్కో గోల్ చేశారు. మహిళల విభాగంలోనూ మన అమ్మాయిలకు నిరాశే ఎదురైంది. పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో భారత్ 1-5తో బెల్జియం చేతిలో ఘోర ఓటమిని ఎదుర్కొంది. దీపిక(6ని) భారత్‌కు ఏకైక గోల్ అందించింది. లీగ్‌లో 13 మ్యాచ్‌లాడిన మహిళల జట్టు 10 పాయింట్లతో 8వ స్థానంలో ఉంది.




# స్పోర్ట్స్

## ఇంగ్లండ్‌కు గుడ్‌న్యూస్..

### 'నేను రెఢీ' అంటున్న డేంజరస్ పేసర్..!



హెడింగ్లే టెస్టులో బౌలింగ్ యూనిట్‌గా తేలిపోయిన ఇంగ్లండ్‌కు గుడ్‌న్యూస్. ప్రధాన పేసర్లు లేకుండానే భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతున్న స్టోక్స్ సేన.. మార్క్ వుడ్ సేవల్ని ఉపయోగించుకోనుంది. మోకాలి గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న వుడ్ త్వరలోనే ఫిట్‌నెస్ సాధించనున్నాడు. బౌలింగ్ ప్రాక్టీస్ మొదలెట్టిన అతడు జూన్ 31న జరుగబోయే ఆఖరి టెస్టులోపు జట్టుతో కలుస్తాడని టాక్.ఈ విషయంపై శనివారం స్పందించిన ఈ స్పీడ్‌స్టర్ చివరి టెస్టు ప్రారంభం వరకూ తాను ఫిట్‌నెస్ సాధించే అవకాశముందని తెలిపాడు. రిహాబిలిటేషన్ అద్భుతంగా సాగుతోంది. నెమ్మది నెమ్మదిగా బౌలింగ్ సాధన చేస్తున్నాను. మరో రెండు వారాల్లో నేను బౌలింగ్ లయ అందుకుంటా. అంటే.. నేను ట్రాక్‌లో పడుతున్నట్టే అని వుడ్ వెల్లడించాడు.ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో వుడ్ గాయపడ్డాడు. మోకాలికి తీవ్ర గాయం కావడంతో కుంటుతూ మైదానం వీడాడు. మార్చిలో సర్జరీ చేయించుకున్న ఈ పేసర్ నాలుగు నెలల పాటు రిహాబిలిటేషన్‌లో ఉన్నాడు. నిపుణుల పర్యవేక్షణలో వేగంగా కోలుకుంటున్న ఈ స్పీడ్‌స్టర్ భారత్‌తో చివరి టెస్టుకు అందుబాటులో ఉండనున్నాడు. అయితే.. అప్పటివరకూ టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉండేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.